# విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపిన తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్
- రాహుల్ సిప్లిగంజ్ రూపొందించిన పాట సీడీ ఆవిష్కరణ


బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులతో మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, నవంబర్ 19: పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించేందుకు బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల కోసం 290 ఉన్న గురుకులాలను 1000కి పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అదివారం సిద్దిపేటలో నిర్వహించిన తెలంగాణ గురుకుల పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి ఐదేండ్లలో సీఎం కేసీఆర్ వ్యవసాయం, కరెంట్, సాగు, తాగు నీటి సమస్యలను తీర్చి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కాంగ్రెస్ హయాంలో గురుకులాల్లో 1.50 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసించగా నేడు 6 లక్షల మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుతున్నారని తెలిపారు. వేలాది మందికి ఆరోగ్యశ్రీ కింద మోకాలు చిప్ప ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ వాళ్లకు తెలువక మ్యానిఫెస్టోలో రాసుకున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, గురుకుల టీచర్స్ పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

**బీజేపీకి టాటా చెప్పిన నేతలు**


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బాలకృష్ణారెడ్డి

సిద్దిపేట నియోజకవర్గం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, పుల్లూరు గ్రామానికి చెందిన రాష్ట్ర ఓబీసీ జనరల్ సెక్రటరీ ఉడుత మల్లేశం, బజరంగదళ్ జిల్లా అధ్యక్షుడు బయ్యారం కమలాకర్ రెడ్డి, బీజేపీ సిద్దిపేట మండల సెక్రటరీ విజయ్, తీన్మర్ మల్లన్న టీమ్ జిల్లా కన్వీనర్ మోత్కూ సాయికుమార్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాగుల వెంకటేశం, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వప్న, పురుమాండ్ల వెంకట్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సామల్ల నరేందర్ రెడ్డి మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి హరీశ్‌రావుపై అభిమానంతో ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ రూపొందించిన 'ఉద్యమ సూర్యుడా.. వీరుడా.. నీవు మాకు ధైర్యమే.. మాకు సైన్యమే' అనే పాటను రాహుల్ సిప్లగంజ్‌తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.


హాజరైన తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు


రాహుల్ సిప్లిగంజ్ రూపొందించిన పాటను ఆవిష్కరిస్తున్న మంత్రి



వీరారెడ్డిపల్లిలో కళాకారులతో కొత్త మంజులత, ఖాజీపూర్‌లో మాట్లాడుతున్న మంజులత, రోజాశర్మ

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

**జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ**


ఖాజీపూర్‌లో ర్యాలీకి హాజరైన ప్రజలు

మిరుదొడ్డి (అక్బర్‌పేట–భూంపల్లి), నవంబర్ 19: బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మి ఓట్లు వేస్తే గ్రామాల్లో ఎనుకటి చిమ్మ చీకట్లే వస్తాయని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా అని జడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ అన్నారు. దుండగుడి చేతిలో కత్తి పోటుకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి మంజులత, బీఆర్‌ఎస్ పార్టీ యువతా విభాగం రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డితో కలిసి ఆదివారం అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని అల్మాజీపూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాధన్నపేట, ఖాజీపూర్, రుద్రారం, బేగంపేట, భూంపల్లి, అక్బర్‌పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రొత్సహిస్తూ వారి సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు.

**ఎంపీపై అకారణంగా దాడి!**

బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఏం తప్పు చేశాడని దాడి చేశారంటూ ఆయన సతీమణి కొత్త మంజులత ఆవేదనకు గురయ్యారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే నియోజకవర్గం అభివృద్ధిలో పదేండ్లు వెనుకకు పోతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం, బీఆర్‌ఎస్ అక్బర్‌పేట–భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, మాజీ ఎంపీపీ పంజాల కవితాశ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంజుల నర్సింహారెడ్డి, కంచం యాదగిరి, పన్యాల వెంకట్‌రెడ్డి, పెర్క మమత మాధవ్, అనసూయ ప్రతాప్, బక్కి భాగ్యమ్మ వెంకటయ్య, ధర్మారం స్వరూప భిక్షపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్, నాయకులు బోయ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మురళి, జ్యోతిగౌడ్, నర్సింహారెడ్డి, చంద్రం, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం


*బీఆర్‌ఎస్ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని, రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలోనే అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లు ఆమోదించాలని కేంద్రానికి పంపామని, ఇది సీఎం కేసీఆర్ ఎన్నో ఎండ్ల కోరిక అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్ టీఎస్ సంఘం అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, నాయకులు మంత్రి హరీశ్‌రావును కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రధానమంత్రిని కలిసి విన్నవించారన్నారు. రెండోసారి కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి వెంటనే వర్గీకరణను పూర్తి చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కేంద్రం తొమ్మిదేండ్లు నానబెట్టి ఎన్నికల వేళ కొత్త నాటకం ఆడుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి తక్షణమే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు గుర్రాల శ్రీనివాస్, డప్పు శివ, రాజేందర్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.*

*- సిద్దిపేట, నవంబర్ 19*


మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు


తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ సంఘం నాయకులు


బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించిన భూవిల్లాస్ అసోసియేషన్ సభ్యులు


మంత్రి హరీశ్‌రావును కలిసి మద్దతు ప్రకటిస్తున్న ముదిరాజ్‌లు


కన్గల్‌లో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

# బీజేపీ, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

తొగుట, నవంబర్19: మాయమాటలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ అన్నారు. మండలంలోని కన్గల్‌లో ఎంపీ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు అనారోగ్యానికి గురైతే ముత్తన్న నేనున్నా అని సీఎం కేసీఆర్ ఆయన ఇంటికి వెళ్లి అండగా పిలిచి మానవత్వం చాటుకున్నారన్నారు. అమెరికాలో వైద్యం అందించారన్నారు. 2018లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ ధోఖా చేస్తే ముత్యంరెడ్డి బీఆర్‌ఎస్‌లోకి వచ్చారన్నారు. చివరిశ్వాస వరకు ముత్యంరెడ్డి బీఆర్‌ఎస్‌లోనే ఉన్నారని, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ముత్యం తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మూలంగా ఆయన ఆత్మ క్షోభిస్తున్నదని చెప్పారు. ఉప ఎన్నికలో రఘునందన్‌రావు ఇచ్చిన హామీలను విస్మరించారని, రాష్ట్రంలో ఏ సర్వేలో చూసినా బీజేపీకి 3 సీట్లు కూడా రావని స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి నిధులు తెస్తే కొబ్బరికాయ, రిబ్బన్ కటింగ్ చేసుకుంటూ మేమే చేశాం అని నమ్మించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర వర్మ, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొమల కొమురయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, కర్ణాకర్, సుతారి రమేశ్, అనిల్, ఐలయ్య, బాలరాజు, మంగ నరసింహులు, అబీద్ పాల్గొన్నారు.